# పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

- జిల్లాలో 554 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 4,42,254 మంది ఓటర్లు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల అధికారులు



ఎన్నికల విధుల్లో దివ్యాంగురాలైన ఉద్యోగిని

నారాయణపేటరూరల్, నవంబర్29: పేట నియోజకవర్గం లోని వివిధ మండలాలకు బుధవారం అధికారులు, సిబ్బంది ఎన్నికల సామాగ్రితో తరలి వెళ్లారు. జిల్లా కేంద్రంలోని సిం గారం చౌరస్తాలోని దత్త బృందవన్ కళశాలలో ఎన్నికల సా మగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పంపిణీ కార్య క్రమాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష , ఎస్పీ యోగేశ్‌గౌతమ్ పరిశీ లించారు. పేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాంచందర్ ఆధ్వర్యంలో సిబ్బందికి సామాగ్రి అందజేశారు. ఎన్నికల విధులకు హాజరైన అధికారులు, సిబ్బంది సామాగ్రిని సరిచూసుకొని పోలీస్ బందోబస్తుతో ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.

### ఏర్పాట్లు పూర్తి

నారాయణపేట/నారాయణపేటరూరల్, నవంబర్ 29: జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం ఆయన పేటలోని దత్త బృందావన్ కళాశాల, మఖ్తల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఎల క్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం)ల పంపిణీ కార్యక్రమాన్ని ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 4,42,254 మంది ఓటర్లు ఉన్నారన్నారు. గురువారం జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 554 పోలింగ్ కేంద్రాలకు గాను 2,588 మంది పీవో,ఏపీవో,ఓపీవోలను నియమించినట్లు తెలిపారు.



పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్ గౌతం



ఎన్నికల సామగ్రితో తరలి వెళ్తున్న సిబ్బంది

మొత్తం 63 రూట్లలో మఖ్తల్ 35, నారాయణపేటలో28 రూటు ఉన్నాయన్నారు. 92 మంది మైక్రో అబ్జర్వర్‌లు,63 మంది సెక్టోరియల్ అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారన్నారు. ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరిచూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో పీవోల పాత్ర ముఖ్య మైనదన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కంటె ముం దే పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వ హించాల న్నారు. అధికారులకు కేటాయించిన ప్రత్యేక రూట్లలో పోలీస్ బందోబస్తు మధ్య సామాగ్రి తరలించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పో లింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వార పరిశీలించడం జరుగు తుందని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు 12 రకాల గుర్తిం పు కార్డుల్లో ఏదో ఒకటి పరిశీలించి ఓటు వేయడానికి అధి కారులు అనుమతివ్వాలన్నారు. సాంకేతికంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మఖ్తల్ నియో జకవర్గ రిటర్నింగ్ అధికారి మయాంక్‌మిట్టల్, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, పేట రిటర్నింగ్ అధికారి రాంచందర్, డీఎస్పీ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సామాగ్రిని సరి చూసుకుంటున్న సిబ్బంది



సిబ్బందితో మాట్లాడుతున్న పేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంచందర్

# ఎన్నికలకు సర్వం సిద్ధం

మరికల్, నవంబర్ 29: మండలంలో శాసనసభ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మరికల్ మండలంలో నారాయణపేట్ నియోజకవర్గానికి సంభందించి 27 పోలింగ్ కేద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 23,705 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అలాగే మక్తల్ నియోజకవర్గానికి సంబంధించి 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 8,382 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో పురుషులు 11,690, మహిళా ఓటర్లు 12,015 మంది ఉన్నారు. ఎలిగండ్ల గ్రామంలో 1,458 మంది, పస్పుల 752, మరికల్ 8269, ఇబ్రాహీంపట్నం 460, పల్లెగడ్డ 723, అప్పంపల్లిలో 1,377, పెద్దచింతకుంటలో 2,336, వెంకటపూర్ 719, మాధ్వార్ 2281, తీలేరు 2444, రాకొండ 1382, పుసల్‌పాడ్‌లో 1504 మంది ఓటర్లు ఉండగా, మక్తల్ నియోజకవర్గంలో 8,382 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనుండగా అందులు పురుషులు 4,138, మహిళా ఓటర్లు 4,244 మంది ఉన్నారు. చిత్తనూర్‌లో 1,994, జిన్నారం 2,003, ఎక్లాస్‌పూర్ 914, కన్మనూర్ 2,732 గాజులయ్యతండాలో 739 మంది ఓటర్లు ఉన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఓటుహక్కు వినియోగించుకునేందుకు స్వగ్రామాలకు చేరుకున్నారు. ఎన్నికల సిబ్బంది సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### మద్దూర్ మండలంలో..

మద్దూర్(కొత్తపల్లి),నవంబర్29: మద్దూర్ మండలంలో 44 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 37,139 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అందులో పురుషులు 18,282, మహిళలు18,856, ఇతరులు ఒకరు ఉన్నారన్నారు. ఎన్నికల కో సం 220 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

కొత్తపల్లి మండలంలో 18 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 16,294 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనుండగా అందులో పురుషులు 8,039, మహిళలు 8,254 ఇతరులు ఒకరు ఉన్నారని అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహలో 90 మంది సిబ్బంది పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల బాహాబాహీ



కాంగ్రెస్ నేతలను చెదరగొడుతున్న పోలీసులు

కోస్గి, నవంబర్ 29 : కోస్గి పట్టణంలో రాజకీయం వేడెక్కింది. గురువారం పోలింగ్ ఉండగా.. బుధవారం రాత్రి 10 గంటలకు పట్టణంలో 15 మంది కాంగ్రెస్ నేతలు డబ్బులు పంపిణీ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలకు తెలిసింది. మున్సిపాలిటీలోని 9వ వార్డులో ప్రజలను పైసలు, మద్యంతో మభ్యపెడుతున్నారని తెలుసుకున్న గులాబీ పార్టీ నేతలు వెంకటనర్సింహులు ఆయన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకొని వారిని నిలదీశారు. మీది కడంపల్లి గ్రామం కదా.. ఇక్కడేమీ చేస్తున్నారని ప్రశ్నించారు. వారి వ్యవహారం అనుమానంగా ఉండడంతో వీడియో తీస్తున్న బీఆర్ఎస్ నాయకులతో కాంగ్రెస్ నేతలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగింది. ఈ క్రమంలో సమాచారం తెలుసుకున్న సీఐ జనార్దన్, ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో అక్కడకు చేరుకొని రెండు వర్గాలను చెదరగొట్టారు. ఈ వార్డులో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### బీఆర్ఎస్ నాయకులపై దాడి కి యత్నం

నారాయణపేటరూరల్, నవంబర్ 29: పేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ నా యకులపై కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారు. సమ స్యాత్మకమైన గ్రామంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామ స్తులు భయబ్రాంతులకు గురైతున్నారు. కాగా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ఘటనలు చోటు చేసు కోకుండా గట్టి బం దోబస్తు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.